# అద్దెకొంప

శ్రీ వసంతరావు రామకృష్ణారావు

నారాయణరావును బదిలీ చేయటం అదే మొదటిసారి, అందులోనూ ఒక పల్లెటూరునుండి ఒక పట్నానికి బదిలీ ఒక్కడేవచ్చి తన స్నేహితుడైన శర్మ యింట్లో బసచేసి, వుద్యోగరీత్యా ఆఫీసులో ఛార్జి పుచ్చుకున్నాడు

నారాయణరావు కుటుంబం, తనూ, భార్యా, యిద్దరు మగపిల్లలే తనకు క్రొత్తగా బదిలీచేసిన పట్నంలో యిల్లూ, వాకిలీ, యేర్పరచుకోకుండా, కుటుంబంతో సహా యెలా వస్తాడు? భార్యాపుత్రులను, పల్లెటూర్లోనేవుంచి, ఒక్కడూ బయల్దేరి పట్నం చేరుకున్నాడు

పగలస్తమానం ఆఫీసులో పనిచేసి, సాయంత్రం అయేసరికి, ఎక్కడైనా, యిల్లు అద్దెకు దొరుకుతుందేమోనని ప్రతిరోజు తిరిగేవాడు ఏమైనా అద్దె కొంపలు, ఖాళీగా వున్నాయేమోనని, రోజుకి ఒకటి, రెండు వీధుల చొప్పున ఆవూళ్ళో వీధులు గాలించి చూశాడు అంగుళం మేర వుండా కట్టేసిన యిళ్లలో, ఒకయిల్లు, అధమపక్షం, ఇంట్లో ఒకవాటా, అయినా ఖాళీగా కనిపించలేదు అతనికి

అతడు, ఆఫీసులో ప్రవేశించి రెండునెలలైంది ఆ పట్నంలో, తనూ, శర్మాకలిసి, ఒక అద్దెకొంపకోసం శక్తివంచనలేకుండా అనేకవిధాలుగా ప్రయత్నించారు కాని, యేంలాభం? ఎక్కడైనా యిల్లు అనేది ఖాళీగావుంటేకదూ, వాళ్ళకు దొరకటానికి పాపం! నారాయణరావుకి యిల్లు దొరకలేదు!

ఆ కారణంచేత, పల్లెటూర్లోవుండి పోవలసి వచ్చిన కుటుంబానికి కొంత సొమ్ముపంపిస్తూ, ఒకటి, రెండుమార్లు, స్వయంగా వెళ్ళి, వాళ్లకు సదుపాయాలు సౌకర్యాలు కల్గించి, యిబ్బంది పడ్డాడు నారాయణరావు తనకు గృహావసతి చూపిన శర్మకు కృతజ్ఞత తెలుపుతూ ఒంటిగా నివసిస్తేనేకాని వీలయిందికాదు! ఉద్యోగధర్మాన్ని బట్టి బదిలీ చేశారు కాని యిల్లు చూపవలసిన బాధ్యత అధికారులకు యెక్కడవుంది?

నారాయణరావు ఒ[illegible] గమనిస్తూన్న శర్మకు ఈ సమస్య యెల్లా అయినా సాధించాలని పట్టుదల కలిగింది అంచేత, మరోవూర్లోవున్న తన బావమరిదికి, ఆ పట్నంలో అద్దెకొంప దొరకలేదని వివరిస్తూ, ఒక పెద్ద వుత్తరం వ్రాశాడు నారాయణరావుకి తెలీకుండా

నారాయణరావు, ఒక్కడూ, ఒంటిగా, ఆరు నెలలు గడిపాడు ఈ ఆరునెలల్లోను, వచ్చిన అది

వారాలు, ఆఫీసు శెలవులూ, అన్నీ అద్దెయిల్లు సంపాదించగలననే ఆశతో, వినియోగించాడు ఒక్కయింట్లోనే రెండు, మూడు కుటుంబాలు కలిసి వుండటంచూసి, తనకుకూడా ఒకభాగం దొరకలేదని విచారించేవాడు

ఒక ఆదివారం వచ్చింది లాభంలేకపోతున్నా పట్టుదలకొద్దీ, ఉత్తరభాగంవైపు వెళ్ళాడు నారాయణరావు ఒక వీధివెంట వెళ్ళిపోతూ, హఠాత్తుగా ఒక యింటిముందు ఆగాడు ఆయింటి మేడ మీద "అద్దెకు యివ్వబడును" అని వ్రాసివుండటంచూసి, సంతోషంతో గృహయజమానిని కలుసుకొన్నాడు ఆమేడ భాగానికి 20 రూపాయలు అద్దె నిర్ణయించుకొని, సంతోషంతో కుటుంబాన్ని తెచ్చాడు

శర్మవద్ద సెలవుతీసికొని, నారాయణరావు ఆయింట్లో దిగాడు కొన్నాళ్ళయింది! ఒకరోజు శర్మా అతని బావమరిదికలిసి, నారాయణరావుని చూడటానికి వెళ్ళారు వీరిని సత్కరించి, మాటల సందర్భంలో, తన భగీరథ ప్రయత్నాల వల్ల యిల్లు దొరికిందని నారాయణరావు చెప్పబోతుండగా శర్మ, "నీకు అద్దెయిల్లు చూపినది యెవరో తెలుసా?" అని అడిగాడు

నారాయణరావు తెలీదని తెల్పాడు వెంటనే శర్మ, తనజేబులోని ఒక న్యూసుపేపరు కత్తిరింపు తన్నితీసి, నారాయణరావు కిచ్చాడు

అందులోయిలా వుంది

ప్రకటన

ఈపట్నంలో స్వంతయిళ్ళు గలవాళ్ళు వీలు చూచికొని, మేడలు, అంతస్తులు కట్టటం మంచిది పట్నంలో గృహవసతి తక్కువ, జనాభా అధికం అద్దెకొంపల కోసం అనుదినం, అనేకులు తిరుగుతున్నారు ఈలవకాశాన్ని వినియోగించుకొని, వీళ్లైనన్ని వాటాలుకడితే, యింటి స్వంతదారులకు మంచిరాబడి వుంటుంది అందరూ త్వరపడుడు!!!

ఇట్లు
ఒక మిత్రుడు

నారాయణరావు, చదువు ముగించగానే, ఈ యిల్లు దొరకడానికి, యీ ప్రకటన తోడ్పడింది ఈప్రకటన చేసినది, నాబావమరిది రాఘవరావు, అని శర్మ అతణ్ణి నారాయణరావుకి పరిచయం చేసాడు

"అద్దెకొంపకుకూడా ప్రకటన చేయాల్సి వచ్చిందా?" అని నారాయణరావు నివ్వెఱపోయాడు!!!


# జయవశీకరణి
## అదృష్టయంత్రము



భగవానుని కృపననుసరించి ఈ యంత్రం సరియైన శాస్త్రనిబంధనల ననుసరించి తయారు చేయబడినది ఇది ధరించుటవలన దురదృష్టం దరిద్రం మొదలైన యీతిబాధలుతొలగి జీవితము సుఖవంతం అభివృద్ధికరం అయి తలపెట్టిన కార్యం జయం పొంది మిత్రుల లాభం మీపై వారిసహాయం దావాలలో విజయం పరీక్షలలో నెగ్గుట కుటుంబంలో సఖ్యత మున్నగునవి ఎన్నియో ఫలితంబు కలుగును ఇది చెడుగ్రహాలను మీనుండి తరిమివేయును

**జయవశీకరణి అదృష్ట యంత్రము వెల రూ 3—0-0, వి పి చార్జీ 0—9—0**

**వి కే. శరగోపాచారియార్** హనుమాన్ జ్యోతిష ఆశ్రమం తిరుత్తణి దక్షిణ ఇండియా